క్లుప్తంగా

5 నుంచి 'జగనన్న ఆరోగ్య సురక్ష-2'

బత్తలపల్లి: ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష-2 కార్యక్రమాన్ని ఈ నెల 5 నుంచి చేపడుతున్నట్లు ఎంపీడీఓ సాయిమనోహర్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. 5న సంజీవపురం, 12న మాల్యవంతం, 19న బత్తలపల్లి-2, 27న పోట్లమర్రి, ఫిబ్రవరి 2న దంపెట్ల, 9న డి.చెర్లోపల్లి, 16న ఓబుళాపురం, 23న అప్పరాచెరువు, మార్చి 1న తంబాపురం, 15న ఈదుల ముష్టూరు విలేజ్ హెల్త్ క్లినిక్‌లలో క్యాంపులు ఉంటాయన్నారు.

నేడు కె. పూలకుంటలో

నల్లచెరువు: కె.పూలకుంట సచివాలయ పరిధిలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష-2 కార్యక్రమం నిర్వహించనున్నారు. ఉదయం 10:30 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి పాల్గొంటారని మండల కన్వీనర్ హైదర్‌వలి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



మాట్లాడుతున్న ఎంపీడీఓ సాయిమనోహర్

బత్తలపల్లి: రాష్ట్రంలో అర్హులైన ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎంపీడీఓ సాయిమనోహర్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని డి.చెర్లోపల్లి, నల్లబోయనపల్లి గ్రామ సచివాలయాల ఆవరణంలో సర్పంచులు గుజ్జల రమాదేవి, ప్రభాకరరెడ్డి అధ్యక్షతన 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర' కార్యక్రమంలో భాగంగా గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను వివరించారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు సుజాత, ఈఓఆర్డీ దివాకర్, వైద్యాధికారి రామకృష్ణ, సీహెచ్‌ఓ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కిరీటం వితరణ



కిరీటం అందిస్తున్న దాతలు

ధర్మవరం అర్బన్: పట్టణంలోని అతిపురాతన శివానగర్ బచ్చునాగంపల్లి కాశీవిశ్వనాథస్వామి ఆలయానికి సోమవారం దాతలు కిరీటం (వెండి నాగాభరణం) వితరణగా అందించారు. పట్టణానికి చెందిన రెడ్డిపల్లి రామచంద్ర, రాజేశ్వరి దంపతులతోపాటు కుమారుడు సాయిమనోజ్, కోడలు లతామనోజ్ అర్చకులకు నాగాభరణం అందించారు. స్వామికి కిరీటాన్ని పెట్టి ప్రత్యేక పూజలు చేశారు.

4 నుంచి క్రికెట్ టోర్నీ

తనకల్లు: మండల పరిధిలోని సింగిరివాండ్లపల్లిలో ఈ నెల 4 నుంచి జగనన్న క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు ఆర్గనైజర్లు శ్రీనివాసులు, రమణ, లక్ష్మీనారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజేతకు రూ. 20 వేలు, రన్నర్స్‌కు రూ. 10 వేల బహుమతిని అందజేస్తామన్నారు. ఈ నెల 3 లోపు ఎంట్రీ ఫీజు రూ. 500 చెల్లించి వివరాలు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలతో లబ్ధి



మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న

ధర్మవరం అర్బన్: కేంద్ర ప్రభుత్వ పథకాలతో ప్రజలకు లబ్ధి చేకూరుతోందని మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న తెలిపారు. పట్టణంలోని ఉషోదయ స్కూల్‌లో సోమవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. పీఎం జన్ ఆరోగ్య యోజన, జన్‌ధన్‌యోజన, సురక్ష బీమా యోజన, జీవనజ్యోతి బీమాయోజన, అటల్ పెన్షన్ యోజన తదితర పథకాలను అమలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రంగస్వామి, నాయకులు బాలం గోపాల్, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జేసీబీకి నిప్పు



కాలిపోయిన జేసీబీ

చెన్నేకొత్తపల్లి: మండలంలోని న్యామద్దలకు చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త శివకుమార్‌కు చెందిన జేసీబీకి ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించారు. బాధితుడు తెలిపిన మేరకు.. గ్రామ సమీపంలో పార్కింగ్ చేసిన జేసీబీకి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. మంటలు చెలరేగడంతో గమనించి, స్థానికులు, రైతులు మంటలు ఆర్పారు.



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి



ఎమ్మెల్యే కేతిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కాచర్ల లక్ష్మి, నాయకులు



ఎమ్మెల్యే సిద్దారెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న మున్సిపల్ సిబ్బంది

ఉల్లాసంగా.. ఉత్సాహంగా

- ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

ధర్మవరం: నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి శుభాకాంక్షలు చెప్పేందుకు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. వేదపండితులు ఎమ్మెల్యేను ఆశీర్వదించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి శుభాకాంక్షలు తెలిపారు. చేనేత, వైఎస్సార్‌సీపీ నాయకులు గజమాలలతో ఎమ్మెల్యేను సత్కరించారు. నాయకులు, కార్యకర్తల రాకతో ఎమ్మెల్యే నివాసం వద్ద సందడి నెలకొంది.

ధర్మవరం రూరల్: ధర్మవరం మండలంలో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఉదయమే దేవాలయాలకు వెళ్లి పూజలు చేశారు. చిన్న పిల్లలు చాక్లెట్లను పంచుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ధర్మవరం అర్బన్: వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ సుబ్రహ్మణ్యంను సిబ్బంది గజమాలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పోలీసు సిబ్బందికి సీఐ స్వీట్లు అందించారు.

నూతన సంవత్సరానికి ఘన స్వాగతం

కదిరి: కదిరి నియోజకవర్గ ప్రజలు నూతన సంవత్సరానికి ఘన స్వాగతం పలికారు. 'హ్యాపీ న్యూ ఇయర్' అంటూ ఉల్లాసంగా.. ఉత్సాహంగా గడిపారు. కదిరి ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు బి.ఎస్.మక్బూల్ అహ్మద్, డా.బత్తల హరిప్రసాద్, పూల శ్రీనివాసరెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, సాదత్ అలీఖాన్, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషాలు నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ శాఖల అధికారులు, అభిమానుల మధ్య బిజీబిజీగా గడిపారు. ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామిని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు.


పుట్టపర్తి అర్బన్: నూతన సంవత్సర వేడుకలను పుట్టపర్తి మున్సిఫ్ కోర్టులో ఘనంగా నిర్వహించారు. జూనియర్ సివిల్ జడ్జి రాకేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. పలువురు న్యాయవాదులు పూల బొకేలు, పండ్లు, మొక్కలు జడ్జికి అందజేసి శుభాకాంక్షలు చెప్పారు. తహసీల్దార్ నవీన్‌కుమార్, సీఐ కొండారెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కత్తి గంగిరెడ్డి, న్యాయవాదులు రాజేంద్రప్రసాద్, నాగమల్లేశ్వరరెడ్డి, అథావుర్ రెహమాన్, యదుభూషణ, సతీష్‌రెడ్డి, శ్రీనివాసులు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



తాడిమర్రిలో వాసవీమాతకు పూజలు చేసిన దృశ్యం



బత్తలపల్లిలో పూజలందుకున్న ఓంకారేశ్వరుడు



ప్రత్యేక అలంకరణలో తిమ్మమ్మ అమ్మవారు



తిమ్మమ్మ మర్రిమాను వద్ద పర్యాటకుల సందడి

ఎన్పీ కుంట మండలంలో..

ఎన్పీకుంట: మండల కేంద్రంలోని వైఎస్సార్ కూడలి వద్ద యువకులు పెద్ద ఎత్తున బాణసంచా కాల్చారు. ఎంపీపీ ఈటిరాము, మండల కన్వీనర్ కొత్త రంగారెడ్డి, బీసీ నేత బాలక్రిష్ణనాయుడు, వైస్ ఎంపీపీ కేశవరెడ్డి మండల వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి కదిరిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రంలో బీసీనేత బాలక్రిష్ణనాయుడు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.

తిమ్మమ్మమర్రిమాను వద్ద కోలాహలం

కొత్త ఏడాదిని పురస్కరించుకొని ప్రపంచ ప్రసిద్ధి గాంచిన తిమ్మమ్మ మర్రిమాను వద్ద పర్యాటకుల కోలాహలం నెలకొంది. సర్పంచ్ విష్ణుమూర్తి భక్తులకు మినరల్ వాటర్ సదుపాయం కల్పించారు.

అమడగూరులో..

అమడగూరు: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో వేడుకలు నిర్వహించారు. తహసీల్దార్ వెంకటరెడ్డి, ఎంపీడీఓ మునెప్ప, ఎస్ఐ బలరామయ్య, వైద్యాధికారులు మోనా, అపర్ణ, ఏపీఎం గోపాల్‌కు అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు.

నల్లమాడలో..

నల్లమాడ: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ డుంగావత్ సునీతాబాయి ఆధ్వర్యంలో సోమవారం ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. కార్యాలయ సిబ్బంది, పలువురు నాయకులతో కలిసి ఎంపీపీ కేక్ కట్‌చేసి పంచిపెట్టారు. ఏఓ రామచంద్రారెడ్డి, ఏపీఓ సూర్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి త్రివేణి, జిల్లా వ్యవసాయ సలహా బోర్డు సభ్యులు కే.రవిచంద్రారెడ్డి, మండల వ్యవసాయ సలహా బోర్డు చైర్మన్ రఘునాథరెడ్డి, చారుపల్లి మాజీ సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి, నాయకులు శంకర్‌నాయక్, గిరిజాపతి, ఎంసీ బయపరెడ్డి, క్రిష్ణవర్ధన్‌రెడ్డి తదితరులున్నారు.

కదిరిలో...

కదిరి అర్బన్: మండల పరిధిలోని కుమ్మరవాండ్లపల్లిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ బిభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బత్తల హరిప్రసాద్ నివాసంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. బత్తల హరిప్రసాద్ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. బెంగుళూరు రియల్టర్ పాళెం సుధాకర్, సీనియర్ నాయకులు డా.బత్తల వెంకటరమణ, కేఎస్ బాహాద్దీన్, దశరథనాయుడు తదితరులున్నారు.

తాడిమర్రి మండలంలో..

తాడిమర్రి: మండలంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు ఉదయాన్నే నూతన వస్త్రాలు ధరించి ఆనందంగా చాక్లెట్లు ఇచ్చుకుని ఒకరికి, ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. దాడితోటలో సింగిల్‌విండో అధ్యక్షులు వైటీ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు వివేకానందరెడ్డి, ఆరవిందరెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, మహిళలు పాల్గొన్నారు. స్థానిక శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయం, పురాతన శివాలయం, కన్యకాపరమేశ్వరి ఆలయం, ఏకపాదంపల్లి, నార్శింపల్లి గ్రామాల్లోని లక్ష్మీనరసింహస్వామి ఆలయాలు, చిల్లవారిపల్లి కాటికోటేశ్వర ఆలయాల్లో సందడి నెలకొంది.

నల్లచెరువు: మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రమణారెడ్డి, మండల కన్వీనర్ బట్టీ హైదర్‌వలి ఆధ్వర్యంలో కేకు కట్ చేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శకుంతల, ఏఓ రామక్రిష్ణ, వైస్ ఎంపీపీ నారాయణస్వామి, సొసైటీ అధ్యక్షుడు జయచంద్రారెడ్డి, స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బత్తలపల్లి మండలంలో..

బత్తలపల్లి: కొత్త సంవత్సరం ప్రారంభం రోజైన సోమవారం భక్తులు దేవాలయాలకు వెళ్లి పూజా కార్యక్రమాల్లో మునిగిపోయారు. బత్తలపల్లి లలితా త్రిపుర సుందరీ సమేత ఓంకారేశ్వరుడు, లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది ఎంపీపీ బగ్గిరి త్రివేణిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు, జెడ్పీటీసీ సభ్యురాలు కోటి సుధను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ యుగేశ్వరిదేవి, పోలీస్ స్టేషన్‌లో సీఐ ఆరోహణరావు, ఎస్ఐ శ్రీనివాసులుకు కిందిస్థాయి సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎంపీ, ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు

కనగానపల్లి: మండలంలోని వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరం (2024) తొలి రోజు సోమవారం అనంతపురంలోని ఎంపీ, ఎమ్మెల్యే కార్యాలయాలు కిటకిటలాడాయి.

అందరికీ సత్యసాయి ఆశీస్సులు ఉండాలి

పుట్టపర్తి రూరల్: ప్రజలందరిపైనా సత్యసాయి బాబా ఆశీస్సులుండాలని సత్యసాయి ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్ ఆకాంక్షించారు. సోమవారం పుట్టపర్తి పట్టణంలోని ఆయన స్వగృహంలో అభిమానులు, అధికారులు, అనధికారులు సాయి భక్తులు ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గజమాలలు, పుష్పగుచ్చాలు, మిఠాయిలు అందజేశారు. ఈ సందర్భంగా రత్నాకర్ భారీ కేక్ కట్ చేశారు. అనంతరం మాట్లాడుతూ 2024లో యావత్ ప్రపంచంలోని మానవాళిపై సత్యసాయి బాబా అనుగ్రహం ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకొన్నారు. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి రత్నాకర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకుని న్యూ ఇయర్ వేడుకల్లో పాల్గొన్నారు.



వైఎస్సార్ సీపీ నేత మక్బూల్ అహ్మద్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న నాయకులు



జడ్జి రాకేష్‌కు శుభాకాంక్షలు చెబుతున్న న్యాయవాదులు



ఎమ్మెల్యే కేతిరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం



కదిరి అర్బన్: డాక్టర్ బత్తల హరిప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న నాయకులు



ఎంపీ మాధవ్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న దృశ్యం



కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటిబాబు దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డికి శుభాకాంక్షలు చెబుతున్న పోలీసులు



తాడిమర్రి మండలం దాడితోటలో..



ఆర్‌జే రత్నాకర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న ట్రస్ట్ సభ్యులు

సందడే.. సందడి

పుట్టపర్తి: నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఇంటి వద్ద సందడి నెలకొంది. ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపేందుకు అధికారులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పుట్టపర్తి ఆర్డీఓ భాగ్యరేఖ, డీఎస్పీ వాసుదేవన్, సీఐలు కొండారెడ్డి, రామయ్య, రాజేంద్రనాథ్‌యాదవ్ తదితరులు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

పుట్టపర్తి రూరల్: కొత్త ఏడాది సందర్భంగా ఎనుములపల్లి సమీపంలోని శిల్పారామంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకొన్నాయి. ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి కేక్ కట్ చేసి ప్రారంభించి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. శిల్పారామం ఏఓ రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి సంగీతం, జబర్దస్త్ కామెడీషో తదితర సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వైఎస్సార్ సీపీ కన్వీనర్ రంగారెడ్డి, నాయకులు బ్రాహ్మణపల్లి భాస్కర్‌రెడ్డిని సత్కరించారు.



శిల్పారామంలో సాంస్కృతిక ప్రదర్శనలు తిలకిస్తున్న ప్రజలు

గ్రామాలకు అయోధ్య అక్షింతలు



ధర్మవరంలో అక్షింతలు పంచుతున్న దృశ్యం



బత్తలపల్లిలో..

బత్తలపల్లి: అయోధ్య రామ మందిర అక్షింతలను మండలంలోని గ్రామాలకు చేరవేశారు. అయోధ్య శ్రీరామచంద్రుల వారిని పూజించిన పవిత్ర అక్షింతలను గ్రామ గ్రామాన ప్రతి హిందువు కుటుంబానికి చేరవేయాలన్న లక్ష్యంతో మండలంలోని 13 గ్రామ పంచాయతీలకు చేరవేశారు. అక్కడ నుంచి గ్రామాల వారీగా విభజన చేసి గ్రామాలకు చేరవేసి ఇంటింటికి పంపిణీ కార్యక్రమం చేపట్టారు. విశ్వహిందూ పరిషత్, సమరసత సేవా ఫౌండేషన్ మండల నాయకులు మాట్లాడుతూ అయోధ్య శ్రీరాముల వారి అనుగ్రహం పొంది అందరూ సుఖసంతోషాలతో ఉండాలన్నారు. మండల ఇన్‌చార్జ్ సాకే గోపాల్ ఆధ్వర్యంలో బత్తలపల్లి శ్రీలలితా త్రిపుర సుందరీ సమేత ఓంకారేశ్వరుని ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం 13 పంచాయతీలకు అయోధ్య రామ మందిర అక్షింతలను అందజేశారు. కార్యక్రమంలో యోగానందా ఆచారీ, సాయినాథ్, నారాయణస్వామి, గంగప్ప, బోరు శివయ్య, విజయ్, మాధవి, ప్రసాద్, శేఖర్, కమతం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరంలో..

ధర్మవరం అర్బన్: అయోధ్య నుంచి వచ్చిన శ్రీరామ పవిత్ర అక్షింతలు ఇంటింటికి అందించామని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు పులిచెర్ల వేణుగోపాల్ తెలిపారు. పట్టణంలోని రామ్‌నగర్ కోదండ రామాలయంలో సోమవారం శ్రీరామునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను ఇంటింటికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో కోదండరామస్వామి కమిటీ సభ్యులు సోమశేఖర్, పూజారి వెంకటరాముడు, మధు, హరి, కృష్ణమూర్తి, బలరాముడు, గంగప్రసాద్, వరదరాజులు, వాసుదేవుడు, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

జగనన్న చెప్పాడంటే.. చేస్తాడంతే

- ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి

కదిరి టౌన్: జగనన్న చెప్పాడంటే.. కచ్చితంగా చేస్తాడని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి కొనియాడారు. పట్టణంలోని గంగిరెడ్డిపల్లి కాలనీలో సోమవారం పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఒక్కో లబ్ధిదారుకు పెరిగిన పింఛన్ రూ.3 వేలను ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ ఇచ్చిన మాటకు కట్టుబడి పింఛన్ మొత్తం పెంచారన్నారు. అవ్వాతాతలకు సంతోషం పంచారన్నారు. ప్రజానాయకుడికి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సమన్వయ కర్త ఎస్ఎండీ ఇస్మాయిల్, కౌన్సిలర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.



లబ్ధిదారుకు పెన్షన్ మొత్తాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి

54 కొత్త పింఛన్ల మంజూరు

గాండ్లపెంట: మండలంలోని 7 గ్రామ సచివాలయాల పరిధిలో కొత్తగా 54 మందికి వైఎస్సార్ పింఛన్ కానుక మంజూరైనట్లు ఎంపీడీఓ రామానాయక్ సోమవారం తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పింఛన్ల పంపిణీని జనవరి 5వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న డీఈఓ మీనాక్షి

పుట్టపర్తి: ఎస్టీయూ వజ్రోత్సవాల వాల్ పోస్టర్లను సోమవారం సత్యసాయి సెంట్రల్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్, డీఈఓ మీనాక్షి వేర్వేరుగా ఆవిష్కరించారు. యూనియన్ నేతలు రామ్మోహన్, శ్రీనివాసులు, ప్రసాద్, చంద్రశేఖర్, ఆసిఫ్, వినయతుల్లా తదితరులు పాల్గొన్నారు. ఈ నెల 12,13 తేదీల్లో కర్నూలులో యూనియన్ వజ్రోత్సవాలు జరుగుతాయని తెలిపారు.

గుండువారిపల్లిలో 'పల్లెనిద్ర'

అమడగూరు: మండలంలోని గుండువారిపల్లిలో సోమవారం రాత్రి పోలీసులు 'పల్లెనిద్ర' కార్యక్రమం చేపట్టారు. ఏఎస్ఐ ధనుంజయ మాట్లాడుతూ గామస్తులు గొడవలకు దూరంగా ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తులు సంచరిస్తుంటే వెంటనే 100కు డయల్ చేయాలన్నారు. యువత ఆన్‌లైన్ గేములకు, బెట్టింగులకు, ఇతర దురలవాట్లకు బానిసలు కాకుండా భవిష్యత్తుపై దృష్టి సారించాలన్నారు. అక్రమంగా మద్యం, ఇసుకను తరలిస్తున్నా వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో జమేదారు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పఠనం

తాడిమర్రి: స్థానిక వాసవీమాత ఆలయంలో సోమవారం భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పఠనం చేశారు. మహిళలు శ్రీరామ జయ రామ, జయజయ రామ అంటూ హనుమాన్ చాలీసా పఠించారు. శ్రీరాముని, హనుమంతుని చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా పూజలు చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



హనుమాన్ చాలీసా పఠిస్తున్న మహిళలు

శివాలయంలో ప్రత్యేక పూజలు

ముదిగుబ్బ: మండల కేంద్రంలోని హరహర గణపతి దేవాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం శివునికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు రఘునాథశాస్త్రి, రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామిని దర్శించుకున్నారు. తీర్థప్రసాదాలు అందుకున్నారు. కార్యక్రమంలో స్థానికులు ఉన్నారు.



పూజలందుకున్న స్వామివారు